# Visit of President-Elect of the 76th General Assembly of the United Nations and Minister of Foreign Affairs of Maldives to India (July 22-24, 2021)

July 21, 2021

---

# ఐక్యరాజ్యసమితి 76వ జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన అధ్యక్షుడు (ప్రెసిడెంట్-ఎలెక్ట్) మరియు మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి భారత్ పర్యటన (జూలై 22-24, 2021)

జూలై 21, 2021

1. భారత విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్ జైశంకర్ ఆహ్వానం మేరకు, ఐక్యరాజ్యసమితి (యూఎన్) 76వ జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన అధ్యక్షుడు (ప్రెసిడెంట్-ఎలెక్ట్) మరియు మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దుల్లా షాహిద్ 2021 జూలై 22-24 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు.

2. ఈ పర్యటన సందర్భంగా, జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్-ఎలెక్ట్ ప్రధాన మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు అలాగే కీలకమైన అంతర్జాతీయ, బహుళపక్ష, ప్రాంతీయ మరియు పరస్పర ప్రయోజనం కలిగిన ద్వైపాక్షిక అంశాలపై విదేశీ వ్యవహారాల మంత్రితో చర్చలు జరపనున్నారు. సందర్శిస్తున్న విశిష్ట వ్యక్తి గౌరవార్థం విదేశీ వ్యవహారాల మంత్రి అధికారిక విందును కూడా ఏర్పాటు చేయనున్నారు.

3. జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్-ఎలెక్ట్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ)కి సంబంధించి "ఆశావాద అధ్యక్షత: కోవిడ్ మహమ్మారి మరియు సంస్కరించబడిన బహుళపక్షవాదం ఆవశ్యకత" అనే పేరుతో న్యూఢిల్లీలోని సాప్రు హౌస్ ప్రాంగణంలో ఉన్న ఇండియన్ కౌన్సిల్ ఫర్ వరల్డ్ ఎఫైర్స్ (ఐసీడబ్ల్యూఏ)లో జూలై 23న మధ్యాహ్నం వర్చువల్ బహిరంగ ప్రసంగం ద్వారా తన దృక్పథాన్ని పంచుకోనున్నారు.

4. జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్-ఎలెక్ట్ పర్యటన, ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి ఎదుర్కొంటున్న అనేక ప్రపంచ సవాళ్లపై ఆయనతో అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక అవకాశాన్ని అందించనుంది. బహుళపక్షవాదానికి కట్టుబడి ఉండటానికి సంబంధించి అలాగే ఈ సవాళ్లను ఎదుర్కొనడంలో యూఎన్ నాయకత్వానికి మద్దతు విషయంలో భారత్ తన నిబద్ధతను పునరుద్ఘాటించడానికి కూడా ఇది మనకు ఒక అవకాశాన్ని కల్పించనుంది.

5. 2021 జూన్ 7న గౌరవనీయ శ్రీ అబ్దుల్లా షాహిద్ జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన తర్వాత ప్రెసిడెంట్-ఎలెక్ట్ హోదాలో అధికారికంగా ఆయన పర్యటన చేపడుతున్న మొదటి దేశం భారత్ కావడం గమనార్హం.

6. జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్-ఎలెక్ట్ గతంలో చివరిసారిగా మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి హోదాలో 2021 ఏప్రిల్‌లో భారత్‌ను సందర్శించారు. భారత్ అనుసరిస్తున్న పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యత విధానం (నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ) అలాగే ప్రధాన మంత్రి యొక్క "సాగర్" విజన్‌లో మాల్దీవులు ప్రధాన స్థానాన్ని పొందుతోంది. అదేవిధంగా ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న మొత్తం ద్వైపాక్షిక సంబంధాలు అన్నింటినీ ఇరువురు మంత్రులు సమీక్షించే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య శరవేగంగా వృద్ధి చెందుతున్న సంబంధాలు మరింత జోరందుకునేందుకు ఈ చర్చలు తోడ్పడవచ్చని భావిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా మాల్దీవుల్లో భారతీయ గ్రాంట్ సహాయంతో అమలు చేయనున్న అధిక ప్రభావం కలిగిన సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి కూడా ఒక ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి.

**న్యూఢిల్లీ**

**జూలై 21, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.